# డర్టీ డాడీ!

మా డాడీని చూస్తే చాలు స్కూల్ కేంపస్‌లో పిల్లలంతా లాగూలు తడుపుకుంటారు. చేతిలో పేము బెత్తం వున్నా ఎవరినీ కొట్టే అటవాటు లేదు.

పాఠాలు సరిగ్గా శ్రద్ధతో వినకపోయినా... తప్పుల్లేకుండా వప్పగించకున్నా... ఆ పల్లిలను ఎర్రని ఎండలో కాలే ఇసుకలో ఓ అర్థగంట నిలబెడతాడు. లేదూ.. క్లాసు (పీరియడ్) అయ్యేదాక గోడ కుర్చీ వేయిస్తాడు. అక్కడైతే ఎలాంటి మొండి పిల్లలైనా దారకి రావలసిందే!

హెడ్మాస్టరంటే లక్ష్యం లేకపోయినా మాడాడీ అంటే మాత్రం టెరర్!. ఈ కారణంగానే కో-టీచర్సందరికీ డాడీ అంటే అసూయ.

బెస్ట్ టీచర్ అవార్డు వరుసగా మూడు సంవత్సరాలు అందుకున్న హానెస్ట్ అండ్ సిన్సియర్ టీచరాయన!

స్కూల్లో వెనుకక బెంచీల్లో వుండే పిల్లలు మాత్రం స్కూలు అయిపోగానే ఇంటకెళ్లిపోయి మసక చీకట్లు కమ్మేవేళ లాంతర్లు వూపుకుంటూ మా డాడీ దగ్గర ట్యూషన్ చెప్పించుకోవటానికి రావటం వాకు ఇప్పటికీ గుర్తే!

'మొండి వెధవ్వరా నువ్వు' అనేసి సర్పంచ్ కోటకు చెవిమెలేసేవాడు.

కొందరి పిల్లల వీపు మీద గుద్దేవాడు షిడికిలి బిగించి మరికొందరికి తొడపాశం పెట్టేవాడు.

బండాభాయ్ అయినా... మొద్దురాచ్చిప్ప అయినా కత్తికి సానపట్టినట్టు మెరిట్ స్టూడెంట్‌గ తయారయ్యేలా పదునుపెట్టేవాడు.

ఎవ్వరి దగ్గఅ ట్యూషన్ ఫీజు అశించే అలవాటు డాడీకి లేరని వూరంతా తెలుసు!

అది ఇది అని కాదు అన్ని సబ్జెక్టులు చెప్ప దిట్ట! గొర్రెకు బెత్తెడు తోకలాగ... అరోజుల్లోట్ల జీతాలు తక్కువే అయినా ఎవరి నుండి ఏమీ ఆశించేవాడు కాదు.

మాకంటూ సొంత ఇల్లుంది ! ఐదెకరాల మాగాన పొలంవుంది అమ్మ బ్రతికున్న రోజరుల్లో పాడి కూడా వుండేది. పాలు పెరుగు నేటికి కొరత వుండేది కాదు.

పిల్లలెవరైనా తమ ఇంట్లో గాని చేలో గాని పండిన దోసకాయలు... సొర... పొట్ల... అరటి.... ఆకుకూరలు లాంటివి చెతచ్చి ఇచ్చినపుడు వద్దనే వాడుకాదు.

'ఇది,,, నావద్ద చదువుకుంటున్నందుకు గురుదక్షిణట్రా'... నవ్వుతూ అనేవాడు

పిల్లలను ఎగ్జామ్సలో కాపీ కొట్టనిచ్చేవాడు కాదు. సర్పంచ్ కొడుకైనా జిల్లా పరిషత్ ఛైర్మన్ పుత్రుడైనా సరే... అందరికీ ఒకటే శిక్ష !

ఆ కారణంగానే మాడాడీని చూస్తే కొందరికి కంటకింపుగా వుండేది. చాలామంది ఎడల మా డాడీ ధర్మరాజు... సత్యహరిశ్చంద్రుడి కింద లెఖ!

తెల్లటి పంచ... అదే రంగు లాల్చీ... మెడలో అనకొండలా వేలాడే వుత్తరీయం... బొద్దుమీసాలు... ఆరు అడుగుల ఎత్తు... పెదాలపై ఆరని చిరునవ్వు... ముక్కు సూటి మనస్తత్వం చూచి చాలామందికి అసూయ.

'ఇంత నిర్మొహమాటంగ మీ ప్రొఫెషన్‌కి పనికిరాదు మేష్టారూ...' కొందరు సలహా ఇచ్చానా...

తను అనుకునే పంథాలోనే పయనించేవాడాయన!

మార్కులు వేసి పాస్ చేసి పై క్లాసులోకి ప్రమోట్ చెయనందుకు రెడ్డిగారొకాయన మా డాడీ మీద పగ పట్టాడు.

'ఇరవై నాలుగు గంటల్లో నిన్నీ వూరు నుండి బదిలీ చేయించకుంటే నాపేరు గోపాల్ రెడ్డే కాదని' బెదిరించినా ఆయన ప్రిన్స్‌పుల్సు... మంచితనం... ముక్కుసూటితనమే డాడీని అక్కడినుండి కదల్చలేక పోయింది.

డి.ఇ.ఓ... ఆయన పై అధికారులందరికీ డాడీని అభిమానించే వారే ! డాడీ పట్ల అపారమైన గౌరవం కలిగినవారవటం తనకు బాగా కలిసొచ్చింది.

డాడీ వద్ద ట్యూషన్ చదుకున్నవారు అనేకులు ఉన్నతమైన పదవుల్లో వుండటం తనకు పరమానందం!. స్వదేశంలో కలక్టర్ అయినవారు... విదేశాల్లో పై చదువుకోసం వెల్లి అక్కడే స్థిరపడి కోటీశ్వరులు అయినవారూ లేకపోలేదు.'

కొందరైతే... రాజకీయాల్లోకి ప్రవేశించి శాసనసభకు ఎన్నికై మినిస్టర్స్ అయినవారిని చూస్తూ డాడీ మురిసిపోవటం కద్దు.

మమ్మీ హర్ట్‌ఎటాక్‌తో తలవని తలంపుగ కన్నుమూయటం డాడీని కృంగదీసింది. టెన్త్ చదువుతున్న నన్ను పరీక్ష రిజల్ట్సు వచ్చేదాకా తన వద్దే వుంచుకుని కాలేజీ

చదువుకోసం మేనమామ గారింటికి పంపటంతో డాడీ వాడై నాడు.

అప్పటికి డాడీది నడి వయస్సు !

రెండవ పెళ్లి చేసుకోమని అయినవారు స్నేహితులు చెవిలో జోరీగలైనా... తాను ఒంటరిగా మిగిలిపోవటానికే నిశ్చయించుకున్నాడు!

X X X

భార్య తోడు లేకపోయినందున ఆ ఇంట్లో ఒంటరితనం డాడీని అనుక్షణం వెక్కిరించేది! ఆ ఇంట్లో డాడీ మాత్రం తొణికేవాడు కాదు.

కొన్ని రాత్రిళ్లు డాడీకి కంటిమీద కునుకు వుండేది కాదు. నిద్రపోకుండా ఎన్నో రాత్రులు గడిపాడాయన!

శలవుల్లో నన్ను చూడటానికి డాడీ అంకుల్ ఇంటికొచ్చి కొన్నాళ్లుండి నేనెలా చదువుతున్నది అడిగి తెల్సుకుని... కష్టపడి చదవమని ప్రోత్సహించి భుజంతట్టి మళ్లీ వెళ్లిపోయేవాడు.

వండిపెట్టటానికో ఆడమనిషిని పెట్టుకోమని అయినవారంతా మొత్తుకున్నా నసేమిరా అన్నాడు. వంట తనకొచ్చని మరో మనిషి సాయం అవసరంలేదని భీష్మించాడు. బట్టలు వుతికేందుకు అంట్లగిన్నెలు తోమేందుకు... ఇల్లు చిమ్మటానికో మనిషిని నెల జీతానికి పెట్టుకున్నాడంతే!

డాడీ పట్టుదలగల మనిషి! ఇష్టలేకపోతే ఆ దేవుడే దిగొచ్చి చెప్పినా వినడు!

నాకు డాడీని చూడాలన్పించినప్పుడల్లా బయల్దేరి వచ్చి నాలుగురోజులు డాడీతో ఆనందంగ గడిపేవాడిని.

'ఒరే రాఘవా!... నువ్వు చదివి 'లాయర్' కావాలిరా! న్యాయాన్ని... నీతిని నిలబెట్టు! - కేవలం డబ్బు కోసం అడ్డమైన కేసులూ వాదించద్దు! - చిన్నతనంలో నాకు ప్లీడరు కావాలనివుండేది. ఎన్నో కలలుకన్నాను. కానీ దేవుడు నామఖాన మరోవిధంగా రాశాడు... అందుకే టీచర్ని అయ్యాను. ఇదీ మంచి... వాదుకాదు... గొప్ప ప్రొఫెషనే అనుకో... తృప్తి ఆనందం... ఈ వుద్యోంలో తప్ప నాకు వేరెందులోనూ లేదంటే నమ్ము!...' బుల్లి వుపన్యాసం ఇచ్చేవాడు.

'డాడీ! నాకు డాక్టరవాలని వుంది. పేదప్రజలకు ఉచిత సేవలు అందిస్తాను... ఏం? తప్పా?... లాయరే కావాలా?...'

నీకు నచ్చిన చదువు చదువుకునే హక్కు నీకుందిరా! - పోనీ డాక్టరవు! అదికూడా గొప్ప ప్రొఫెషనే... నీకేది ఇష్టమో... కష్టపడి చదవగలవో అదే చదువుకో! డొనేషన్ కట్టి అట్టాంటి చదువు చదవద్దు! మెరిట్‌లో సీటొస్తే డాక్టరే చదువు!...' తలనిరుముతూ ఆప్యాయానురాగాలు వుట్టిపడేలా సలహా ఇచ్చాడు డాడీ.

'డాడీ రేపు చనిపోయిన మమ్మీ తద్దినం కదా! -

'నీకూ గుర్తుందిట్రా? -'

ఇక్కడికొచ్చేటప్పుడు మామయ్య చెప్పి మరీ పంపించాడు...'

'అలాగా... రేపు రమ్మని సద్గుణ శాస్త్రిగారికి చెప్పాను. సమయానికి మామ్య కూడా నిన్నిక్కడికి పంపించాడు. ఇంకేం... నీచేతనే మీ మమ్మీ తద్దినం పెట్టిస్తాను. రేపటికి కావలసినవన్నీ శాస్త్రిగారు రాసిచ్చిన లిస్ట్ ప్రకారం తెచ్చివుంచాను. నువ్వు బైటికెళ్లినపుడు... శాస్త్రిగారింటికెళ్లి, రేపు మనింట్లో కార్యం విషయం ఓసారి గుర్తుచేసిరా ! ఏం?-'

హుషారుగ తలూపి చొక్కా తొడుక్కొని వీధిలోకి నడిచాను.

X X X

ఎన్నికలు రావటాన కొత్తపార్టీ గెలిచి సరికొత్త మంత్రివర్గం ఏర్పడటంతో అనేకమైన మార్పులు చోటుచేసుకున్నయ్.

ఆ క్రమంలోనే ఎక్కువ కాలం ఒకే చోట ఉద్యోగం చేస్తున్న**వారం**దరికీ బదిలీలొచ్చినయ్.

మా డాడీని కూడా మాచర్లకు **మార్చారు!**

డాడీకి నాకు మధ్యవున్న దూరం **చాలా పెరిగింది. తరచు రావటానికి** వీలు పడటం లేదు.

నరసింహయ్యకు మాచర్ల వూరు పూర్తిగ కొత్త ! అక్కడి **మనుషులు కొత్త.** స్కూలు కొత్త... విద్యారిథనీవిద్యార్థులు కొత్త కావటం మూలాన తాను నిలదొక్కుకోవటానికి కొన్ని నెలలు పట్టింది.

పేరుకే స్కూలు ! పెత్తనం అంతా రాజకీయనాయకులదే!- వారు చెప్పినట్టే వినాలి! తల అడ్డంగా ఆడించిన వాళ్లను సాగర్ కెనాల్లో విసిరేసే సాంప్రదాయం నెలకొని వున్నదనే విషయం తెలీగానే నరసింహయ్య బెదిరాడు. మనసులో ఏదో

తెలియని భీతి! భవితపై ఆందోళన... మనిషిని కలవరపెట్ట నాగినయ్!

స్కూల్లో టీచర్ల కొరత తీవ్రంగా వుందని తెలిసింది. తనకు సంబంధం లేని సబ్జక్ట్ కూడా క్లాసులు తీసుకోవలసివచ్చింది! పిల్లలేమో స్కూలుకురారు. మాభైశాతం ఆప్సెంట్ ! అయినా అందరికీ వచ్చినట్టు అటెండెన్సు పై నుండి వచ్చే వొత్తిడికి తలొగ్గి వేయక తప్పటంలేదు. ఏటా అన్ని తరగతుల్లోనూ పూర్ రిజల్ట్స్ వస్తున్నాయనే వాస్తవం నరసింహయ్యను కలవరపరచినయ్.

టెన్త్ క్లాసు పిల్లలు ఫైనల్ ఎగ్జామ్స్‌లో విచ్చలవిడిగా మక్కీఇరంగంగా పుస్తకాలు పక్కన పెట్టుకుని కాపీలు కొడుతున్నా ఎవరూ ఏమీ చేయలేని దుస్థితి.

'మేష్టారూ! మీ గురించి గొప్పగా విన్నాం!... కానీ ఇక్కడి పరిస్థితులు వేరుగావున్నయ్. అయినా మనం సహకరించాలి!- మన మనస్సాక్షికి వ్యతిరేకంగ అన్యాయం జరుగుతున్నా కళ్లు చెవులు మూసుకోక తప్పదు...' ఉపదేశించాడు యాదిరెడ్డి హెచ్.ఎమ్.

ఆయన పేరుకే హెడ్మాష్టరని వచ్చిన కొత్తల్లోనే నరసింహయ్యకు తెలిసినా నోరు మెదపలేక పోయాడు.

టెన్త్‌లో కనీసం ముప్ఫై శాతమైన విద్యార్థులు పాస్ కాకపోవటంతో పై నుండి... రాజకీయ వర్గాల నుండి టీచర్ స్టాఫ్ పై వత్తిడి... బెదిరింపులు ఎక్కువ కావటం కళ్లారా చూస్తూ సహించలేకపోతున్నాడు నరసింహయ్య పోనీ తాను లాంగ్‌లీవులో పోతే... లీవు ఇవ్వకుంటే మెడికల్ లీవులో పోతేనో!... ఆలోచనలు పరిపరి విధాల పోతున్నయ్!

రాజకీయాల ధాటికి తట్టుకోలేకపోతున్నాడు. ఎవరెటుపోతే తనకు దేనిక?- తన పనేదో తాను చేసుకుపోవటానికే నిర్ణయించుకున్నాడు.

X X X

అక్కడ అబ్బాయిలెవ్వరూ తన వద్దకు ట్యూషన్‌కు రావటంలేదు. నలుగురు ఆడపిల్లలు మాత్రం వచ్చి ప్రైవేటు చెప్పండి మాస్టారూ? అనడిగితే కాదన్లేకపోయాడు నరసింహయ్య.

అసలు వుద్యోగానికే రాజీనామా చేసి తిరిగి తనింటికి వెల్లిపోదామనుకుంటున్న క్షణాల్లో... పాపం ఆడపిల్లలు ట్యూషన్ చెప్పండీ అంటూ వచ్చిన వాళ్ల ముఖాలు

చూస్తూ వారిపట్ల వాత్సల్యంతో తన నిర్ణయాన్ని మార్చుకోక తప్పలేదు. తన వృత్తి... అందులోవ్నే తీప్తి నరసింహయ్యను కట్టిపడేసినయ్. వాళ్ల కొచ్చిన మార్కులు చూశాడు కనుక అయ్యోపాపం అనుకున్నాడు. ఇదే పిల్లలు పబ్లిక్ ఎగ్జామ్స్‌లో చెప్పాలని తీర్మానించుకోబట్టే వుద్యోగానికి రాజీనామా ఇవ్వాలనే ప్రయత్నాన్ని వాయిదా వేసుకోక తప్పలేదు.

'మీ పేరెంట్సును కూడా తీసుకొచ్చి నాతో ట్యూషన్ చెప్పించుకునే విషయంలో మాట్లాడితే బాగుంటుంది అమ్మాయిలూ...' నలుగురి ముఖాల్లోకి చూస్తూ అన్నాడు.

'మావాళ్లు రారుసార్...'

'ఎందుకని?-'

'ఎందుకంటే... ఆడపిల్లలకు చదుకెందుకు అంటున్నారు.

ట్యూషన్ 'ఫ్రీ' గానే చెప్తా... ఫీజు ఏమీ ఇవ్వనక్కర్లేదని మీ పేరెంట్స్‌తో చెప్పండి పిల్లలూ...'

'అయానా పంపరు సార్! మాకేమో చదువుకోవాలని... ఇంట్లో వాళ్లు వద్దనీ... సదువు మానేయటానికి మాకు మనసొప్పటంలేదు మేస్టారూ...'

'అయితే సరే!... మీ యిష్టం!... రోజూ సాయంత్రం అయిదు గంటలకు రండి చీకటి పడే లోపే మిమ్మల్ని ఇళ్లకు పంపేస్తాను ఆడపిల్లలు కదా మీరు - లేటుగా ఇళ్లకు వెడితే మీ పేరెంట్స్‌కి ఎక్స్‌పలనేషన్ చెప్పకోవటం డెలికేట్‌గా వుండచ్చు...'

అక్కడితో ఆడపిల్లలు నలుగురూ తిరిగి ఇళ్లకు వెళ్లిపోయారు.

X X X

ఫైనల్ ఎగ్జామ్స్ దగ్గరపడుతున్నయ్ !

ఘోరం జరిగిపోయివుంటుందనే భీతి కన్నతల్లిలో కలిగింది. ఈ విషయం కల్పవల్లిని అడిగితే బుకాయించింది. అలాంటిదేం లేదని తాను ఎవ్వరినీ ప్రేమించలేదని దేవుడి మీద ప్రమాణం చేసినా కూతురి మాటలు నమ్మశక్యంగా లేవన్పించింది. పోనీ మోగుడితో తన అనుమానాన్ని వ్యక్తంచేస్తేనో? అమ్మో పిల్లల్ని బతక నివ్వడు.... చంపేస్తాడు. ఒక్క గానొక్కకూతురు లేక లేక కలిగిన పిల్ల.గారాబంగా పెంచుకుటున్నారు.

కల్పవల్లి స్నానం చేసేటప్పుడు బాత్‌రూమ్‌లోకి తల్లిని రానీకుండా జాగ్రత్త

పడుతోంది అవును తన పొట్ట పెరగుతోంది. ఇది ఇంకా పెరిగినప్పుడైనా తాను పట్టుబడి పోకతప్పదు. అప్పుడైనా నజం చెప్పాల్సివస్తుంది.

తానీ తప్పుడు పని ఎందుకు చేసినట్టు? నరసింహయ్య మేష్టారు బలవంతం చేసినప్పుడు తాను లొంగిపోక తప్పలేదు. తాను పెద్దగా రిచి గోల ఎయ్యబుద్ధికాలేదు. ఎంతైనా మాష్టారు కదాని తనకు రిగిన అన్యాయాన్ని మనసులోనే దాచుకుంది. ఎవ్వరికీ ఎలాంటి అనుమానం రాకుండా జాగ్రత్త పడుతోంది కల్పవల్లి.

తన ఖర్మ కాలి నెలతప్పింది! కడుపొచ్చింది! పిన్న వయసులో తన పరిస్థితి కన్న తల్లికైనా చెప్పుకోవాలన్పించలేదు. తాను చేసింది తప్పుడు పతి. తనకు జరిగింది అన్యాయం కాదు... ఘోరం జరిగిపోయింది.

ఒకరోజు తల్లి కల్పవల్లిని నిలదీసింది. నయాన భయాన అసలు ఏంజరిగిందో తెల్సుకోవాలని కన్నతల్లి మనసు ఆందోళన పడసాగింది.

'మీ నాయనకు చెప్పన్లే కల్పా!... నిన్ను అన్యాయం చేసిందెవరు?- నిజం చెప్పు నాకైనా...' బుజ్జగింపుగ లాలనగ అడిగింది.

కల్పవల్లి నిజం కక్కేసింది!

'ఈ వార్త భర్త చెవిలో వూదింది సుబ్బాయమ్మ.

రంగయ్య నిప్పుతొక్కిన కోతే అయానాడు! బి.పి. రెయిజైంది. వంట్లో రక్తం వుడికిపోయింది. ప్రైవేటుకొచ్చిన ఆయ్యోరైమండి... అందరికీ నీతి న్యాయం తెల్పాల్సినోడు... తనకూతురినే తల్లిని చేస్తాడా?- వాడి అంతుతేలుస్తాను. చావగొట్టి చెవులు మూస్తాను. పోలీసు రిపోర్టిచ్చి పంతులు వుద్యోగం వూడిపోయేలా చేస్తాను... రంగయ్యంటే ఏమనుకున్నాడో?-

కల్పవల్లిని పెళ్లాన్ని వెంటపెట్టుకుని నరసింహయ్య పంతులు ఇంటికి వెళ్లాడు రంగయ్య.

వీళ్లని చూచిన నరసింహయ్య మేష్టారి గుండె జారిపోయిది. కల్పవల్లి నిజం చెప్పివుంటుంది. తనమీద యుద్ధానికొచ్చివుంటారు. తాను చేసింది పొరపాటుకాదు. ఘోరమైన నేరం. ఒక విద్యార్థిని పై లైంగిక వేధింపు చర్యకు పాల్పడ్డాడు. భార్య చనిపోయి చాలాకాలం అయినందున మనసులో చెడ్డ కోరిక మొగ్గతొడగటంతో తొందరపడ్డాడు.

అందుకే వాళ్ల ఎదుట నోరు మెదపలేక దోషిలా నిల్చుండిపోవలసిన అగత్యం

ఏర్పడింది!

'ఏంది పంతులూ నీయవ్వారం? ప్రైవేటుకోసమని నీవద్దకొస్తే నువ్వు నా కూతురికి నేర్పిన పాఠాలు ఇవా? - నీవు మనిషివా మృగానివా? అభం శుభం ఎరుగని చిన్నపిల్ల జీవితంతో ఆడుకుంటావా? నిన్నొదల!... నీ అంతు చూస్తాను...' అనేసి నరసింహయ్య మీదికి లంఘించాడు రంగయ్య.

నరసింహయ్యను చావ చితకొడుతుంటే నోరైనా విప్పలేదు. ఈ దండన తనకు సరైనదే అన్పించింది. తను చేసిన తప్పిదానికిదే సరైన శిక్ష అనేసి పశ్చాత్తాపడాసాగేడు మనసులో.

మేష్టారు రోడ్డు మీదికీడ్చాడు రంగయ్య. చుట్టూ చేరినవారంతా నిశ్చేష్టులై చూస్తూండిపోయారు. చొక్కా పట్టుకు ఈడ్చుకుంటూ దగ్గర్లో వున్న పోలీస్‌స్టేషన్ చేరుకున్నాడు రంగయ్య. వెంట భార్య, కుమార్తె అనుసరించారు.

X X X

కొన్నాళ్ల తర్వాత నాకీ విషయం తెలిసింది. ఆరాత్రే బస్సులో మాచర్ల చేరుకుని నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వెళిలన నాకు తండ్రికి శిక్షపడిందని... జైల్లో వున్నాడనీ ఎస్సై చెప్పటంతో... క్రమశిక్షణే జీవితంగ బ్రతికిన తండ్రికి ఇలాంటి నీచమైన ఆలోచన ఎలా వచ్చింది? ఎందుకొచ్చింది.-

కన్నతండ్రి మీద ఏహ్యాభావం కల్గింది. జైలుకెళ్లి తండ్రిని చూడాలని కూడా అన్పించలేదు. ఇంత డర్టీ డాడీ కడుపున పుట్టానా నేను!.

తండ్రిలో గల సుగుణాలకు పొంగిపోయిన నేను... ఇప్పుడాయన చేసిన దౌర్భాగ్యపు పనికి అసహ్యించుకోవలసి వచ్చినందుకు నా గుండె రంపపుకోతకు గురైంది.

అదేరోజు మామ్మ దగ్గరికి తిరుగు ప్రయాణమై వెళ్లిపోయాను. బ్రతికివున్నా... డాడీ తనకు లేడనే అన్పించింది. అలాంటి మనిషిన పబ్లిక్ చంపేసి వుండానా బాగుండేదన్పించింది.

ఇలాంటి రోగ్... డర్టీఫాదర్... ఎవ్వరికీ వుండకూడదనుకున్నాను. తండ్రి ఇంకా చావుండా బ్రతికి జైల్లో వున్నందుకు నాకు రోతపుట్టింది. అసహ్యం వేసింది.

ఇలాంటి నరరూప రాక్షసులుండగ... 'గురుబ్రహ్మ గురువిష్ణు... గురుదేవో మహేశ్వర:' అనేదానికి అర్థం పూజ్యమౌతుందన్పించింది నాకు!!

---సమాప్తం---